ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 03 సంచిక -123 పేజీలు - 8 వెల - 03/- గురువారం 20 ఆగస్టు 2026

# గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కోకొల్లలు

**అనర్హులతో పేపర్లు దిద్దించిన ఘనత ఆనాటి వైసిపిది**

**ప్రైవేట్ ఏజెన్సీలకు పేపర్లు దిద్దే బాధ్యత అప్పగింత**

**ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులకు అప్పగింత**

**అసెంబ్లీలో ఆనాటి దుర్మార్గాన్ని ఏకరువు పెట్టిన చంద్రబాబు**



**అమరావతి,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. 'గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. మిగతా2లో...



## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

**అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు**

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**

**న్యూఢిలీఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర మిగతా2లో...

## ఏపీ మండలి డిప్యూటీ చైర్మన్‌గా వైసీపీ ఎమ్మెల్సీ ఏకగ్రీవ ఎన్నిక



**అమరావతి ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ మండలి డిప్యూటీ చైర్మన్‌గా వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలిలో టీడీపీ, బీజేపీ, జనసేన సభ్యుల కంటే వైసీపీ సభ్యులు మెజార్టీ సంఖ్యలో ఉండడంతో కూటమి తరుపున ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో బుధవారం మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు మండలి చైర్మన్ మోషేన్ రాజు మిగతా2లో...

# త్యాగం మీది... అండ మాది

**వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం**

**నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు**







## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

## ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రెండేళ్లలో రూ.25 కోట్లతో 548 పనులు చేపట్టాం**

**రెండేళ్ళలో 1800కోట్లతో పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి**

**చంద్రబాబు ముందుచూపు వల్లే ఏలేరు ఆయకట్టుకు నీరిస్తున్నాం**

**- అసెంబ్లీలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**అమరావతిఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు, తాగు నీటి సరఫరా పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం అసెంబ్లీలో యల్లసిరి కెనాల్ పనులు, ఏలేరు జలాశయం పరిధిలోని ఆయకట్టుకు నీటి సరఫరాపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సమస్యలను పరిష్కరిం చేందుకు అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో ఇటీవలే పరిశీలనలు చేపట్టామని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరందించాలనే ముందుచూపుతో నాడు చంద్రబాబు పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంను నిర్మించారని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ 53 వేల ఎకరాల ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు, 1.48 లక్షల ఎకరాల పుష్కర ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పోలవరం ఎడమ కాలువ పనులపై రూ.1,800 కోట్లు ఖర్చు చేసి, అత్యంత క్లిష్టమైన మిగతా2లో...

## ప్రత్యక్ష ఎన్నికలతో ప్రయోజనాలు




**నేరుగా ఎన్నికైన వారికి ప్రజల్లో ఆదరణ:అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి**

## ఏపి ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లుకు శాసనసభ ఆమోదం

**సభలో బిల్లును ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




## 'స్వాప్ దానం'కు అవకాశం

**శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**మంత్రి ప్రవేశపెట్టిన మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లుకు సభ ఆమోదం**



**అమరావతి,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్)::** జీవన్మృతుల ( బ్రెయిన్‌డెడ్ ) వ్యక్తుల అవయవ దానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.10,000 నుంచి ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026పై బుధవారం శాసనసభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా మంత్రి

మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కోకొల్లలు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారని నిలదీసారు. మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు.తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారని ఆనాటి అక్రమలాపై చంద్రబాబు ఏకరువు పెట్టారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైందన్నారు. వైకాపా హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాల్సిందేని చంద్రబాబు అన్నారు. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదని సీఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్-1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు.ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పానని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు.

# త్యాగం మీది... అండ మాది

**అమరావతిఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.రూ.518 కోట్ల మేర పరిహారం అందజేతవెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించా రు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభు త్వం చెల్లించినట్లైంది. నిర్వాసితుల కోసం 7 పునరా వాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

# ఏపి ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లుకు శాసనసభ ఆమోదం

**అమరావతి,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లు-2026కు శాసనసభ ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాలు మూడవ రోజున స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రవేశపెట్టారు. మంత్రి ఫరూక్ ప్రవేశపెట్టిన బిల్లులోని ముఖ్యాంశాలను ప్రశంసిస్తూ వాటికి పూర్తి మద్దతు తెలుపుతూ బిల్లును ఆమోదించాలని ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. ప్రతిపాదనలకు సభ్యుల ఆమోదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రకటించారు.బిల్లును ప్రవేశపెట్టినప్పుడు మంత్రి ఫరూక్ శాసనసభలో బిల్లు ముఖ్య ఉద్దేశంతో పాటు అందుబాటులోకి వచ్చే సులభతరమైన విధానాలను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లుతో రాష్ట్రంలో విశ్వాస-ఆధారిత నియంత్రణ చట్రాన్ని పెంపొందించుటకు, పౌరుల యొక్క జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుచుటకు, మరియు కార్యకలాపాల నిర్వహణను వేగవంతం చేయుటను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సూచించిన నియంత్రణల సడలింపు, అనుసరణ భారాన్ని తగ్గించే సంస్కరణలను అమలు చేయడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని మంత్రి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ చట్టం-1999 క్రింద ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అంతర్జాతీయ ప్రమాణాలు మరియు మార్గదర్శకాలు ఆధారంగా ఉండేలా చేసినట్లు, నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు సంబంధించిన ప్రస్తావనలను తొలగించినట్లు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ల పునరుద్ధరణ కోసం థర్డ్-పార్టీ ఫైర్ ఆడిట్ ఏజెన్సీలు అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి, వాటి ఎంపానెల్మెంట్కు సంబంధించిన అర్హతలు, ప్రమాణాలు, విధులు, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణా నిబంధనలను చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ సింగిల్ విండో క్లియరెన్స్ చట్టం-2002 కింద పరిశ్రమలకు సంబంధించిన అనుమతులపై క్రమబద్ధమైన పర్యవేక్షణ, స్పష్టమైన అధికారాలతో పాటు తప్పనిసరి ఎస్కలేషన్ అథారిటీతో కూడిన రాష్ట్ర మరియు జిల్లా కమిటీలతో కూడిన రెండు అంచెల సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని ప్రతిపాదించామని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ చట్టం- 2017 లో సేవలు తిరస్కరించబడినప్పుడు లేదా నిర్ణీత గడువులో అందించనప్పుడు, దరఖాస్తుదారులు తామే స్వయంగా అప్పీల్ దాఖలు చేయాల్సిన అవసరం లేకుండా ఆటో-అప్పీల్ విధానం ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఏదైనా సేవ తిరస్కరించబడినా లేదా నిర్ణీత గడువులో అందించబడకపోయినా, అప్పీల్ స్వయంచాలకంగా దాఖలైనట్లుగా పరిగణించబడుతుందన్నారు. అప్పీలేట్ అథారిటీ 21 రోజుల్లోపు ఆ అప్పీల్‌ను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే సేవను అందించమని ఆదేశించడంతో పాటు, పరిహారం చెల్లించాల్సిందిగా కూడా ఆదేశించవచ్చునని పేర్కొంటూ మంత్రి ఫరూక్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును ప్రవేశపెట్టగా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

## - సంస్కరణలపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**:నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# టేబుల్‌పై డీఎంకె అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు.

అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

# ఏపీ మండలి డిప్యూటీ ఛైర్మన్‌గా వైసీపీ ఎమ్మెల్సీ ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మాధవరావును ఛైర్మన్ స్థానంలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ కార్యక్రమానికి కూటమి సభ్యులు ఛైర్మన్ సీటు వద్దకు రాకపోవడంతో మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి సభ్యులు సభా సంప్రదాయాలను పాటించడం లేదని ఆరోపించారు. చైర్ పట్ల అగౌరవంగా వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమని, సభా సాంపరదాయాలు, గౌరవాలు శాశ్వతం అని అన్నారు.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):**

వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

పాంపా, తాండవ, ఏలేరు నదుల క్రాసింగ్ పనులతో పాటు 11 హైవే క్రాసింగ్ వంతెనల పనులను పూర్తి చేశామని తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంతో పాటు పోలవరం ఎడమ కాలువ పనులను ముందుకు తీసుకెళ్లడం వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించే పరిస్థితి ఏర్పడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి అవసరాల కోసం 950 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏలేరు ఆయకట్టుకు ఇప్పటివరకు 2.6 టీఎంసీల నీటిని పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఏలేరు నదీగర్భంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా బెడ్ లెవల్ పడిపోయిందని, దీంతో గ్రావిటీ ద్వారా నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 548 ూడఓ పనులకు రూ.25 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏలేరు ఆయకట్టుకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరో రూ.15.84 కోట్లతో ఓ అండ్ ఎం పనులకు ప్రతిపాదనలు పంపామని మంత్రి వెల్లడించారు.

# ప్రత్యక్ష ఎన్నికలతో ప్రయోజనాలు

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 19**:ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ ఛైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరుగా ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ ఛైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, ఛైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ ఛైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.

# 'స్వాప్ దానం'కు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. అవయవదానం, ప్రాముఖ్యత, ప్రస్తుత పరిస్థితులు, బిల్లులోని ముఖ్యాంశాల గురించి వివరించారు. ఒక బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి ఎనిమిది అవయవాలను సేకరించి అవసరమైన వారికి అందించవచ్చని మంత్రి తెలిపారు. 5,920 మంది నిరీక్షణరాష్ట్రంలో సుమారు 5,920 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరిలో దాదాపు 100 మంది గుండె, 3,000 మంది కిడ్నీ, 2,000 మంది లివర్ మార్పిడి కోసం నిరీక్షిస్తున్నారని మంత్రి వివరించారు. పాంక్రియాస్ మార్పిడి కోసం నలుగురు ఉన్నారని తెలిపారు. పుట్టిన నెల రోజుల వయసున్న శిశువుల నుంచి 90 ఏళ్ల వయసున్నవారి వరకు అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. పదేళ్లలోపు వయసున్న సుమారు 40 మంది పిల్లలు కూడా ఈ జాబితాలో ఉన్నారని వెల్లడించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయ దారి సమస్యలకు త్వరలోనే తిరోగమనం

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలతో శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు -ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు

**రేణిగుంట మండలం ఆగష్టు:19(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని చారిత్రాత్మక శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు, పా పానాయుడుపేట గ్రామంలో ప్రతినిత్యం ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి.





ఆలయానికి వచ్చేవారికి, స్థానిక ప్రజలకు రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా మారిన విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వెంటనే నూతన రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాగా, పనులు ప్రారంభమైనప్పటికీ మధ్యలో తారు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణం కొంత ఆలస్యమైంది. ఇటీవల తారు అందుబాటులోకి రావడంతో, ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు పర్యవేక్షణలో రోడ్డు పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు మాట్లాడుతూ "ప్రజల, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు వేగంగా జరిగేలా చూస్తున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి గుడిమల్లం ఆలయ కమిటీ తరపున, స్థానిక ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం" అని పేర్కొన్నారు.

**రైతుల ఉదారత విశేష స్పందన:**
ఈ రోడ్డు నిర్మాణంలో అత్యంత విశేషమైన అంశం ఏంటంటే స్వామివారి దారి కోసం, ప్రజా సంక్షేమం కోసం స్థానిక రైతులు స్వతహాగా ముందుకు వచ్చి తమ సొంత భూములను రోడ్డు నిర్మాణం కోసం ఇచ్చారు. రైతుల ఈ ఉదారతను పలువురు అభినందించారు.
రోడ్డు నిర్మాణ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభింపజేస్తామని బత్తలగిరి నాయుడు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తో పాటు మాజీ సర్పంచ్ పద్మనాథం నాయుడు, ఇంజనీర్లు కిరణ్, మోహన్, నాయకులు మనోహర్ నాయుడు, చంద్రరెడ్డి మరియు పలువురు ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ పాఠాలు నేర్పిన హౌస్‌ల పదవీ స్వీకార కార్యక్రమం

### పదవులకు న్యాయం చేయండి.. నాయకత్వంలో రాణించండి!

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
సృజనాత్మక అభ్యాస కార్యకలాపాల్లో భాగంగా సావిత్రిబాయి హౌస్, సరోజినీ హౌస్, లక్ష్మీబాయి హౌస్, కస్తూరిబా హౌస్‌ల నూతన పదవీ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తన, క్రమశిక్షణను పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ముఖ్య అతిథి వరల్డ్ కరాటే ఫెడరేషన్, ఏషియన్ కరాటే ఫెడరేషన్ జడ్జి, టీమ్ ఇండియా కోచ్ సెన్సే పి. జగదీష్ కుమార్, ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా సెన్సే పి. జగదీష్ కుమార్ మాట్లాడుతూ.. నూతనంగా పదవులు స్వీకరించిన విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలకు కచ్చితంగా న్యాయం చేయాలని సూచించారు. నాయకత్వం అంటే పదవిని పొందడం మాత్రమే కాదని, బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడం, ఇతరులకు ఆదర్శంగా నిలవడమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పనిచేస్తూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.
ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ..




విద్యార్థులు సృజనాత్మక అభ్యాస కార్యక్రమాలపై మరింత ఆసక్తి కనబరచాలని సూచించారు. పదవులు స్వీకరించిన విద్యార్థులు వాటితో వచ్చే బాధ్యతలను అర్థం చేసుకుని, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు.
కార్యక్రమం ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బాదల్ సోకెన్, క్రీడా శిక్షకుడు వజ్రరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన




ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అందరి సమష్టి కృషి, సహకారంతో హౌస్‌ల పదవీ స్వీకార కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పత్రికల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్

**ప్రభుత్వ ప్రకటనల్లో 30 శాతం వాటా కల్పించాలి**
**సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ప్రమాద బీమా ఇవ్వాలి**
**ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మధ్యతరహా,**
**చిన్న పత్రికల జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని మధ్యతరహా, చిన్న దినపత్రికలు, వార, పక్ష, మాస పత్రికల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న దినపత్రికలు, పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి డీఎస్పీ చంద్రశేఖర్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ ఇన్‌చార్జి జయరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగోను ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీల ఎన్నిక జరిగింది.

**మధ్యతరహా,చిన్న పత్రికలకు 30 శాతం వాటా కల్పించాలి**
చిన్న, మధ్యతరహా పత్రికలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటి పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం విడుదల చేసే ప్రకటనల్లో మధ్యతరహా, చిన్న, ఇతర పత్రికలకు 30 శాతం వాటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్రికల ఎంప్యానల్‌మెంట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక వార్తల కవరేజీలో చిన్న పత్రికలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.



**డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి**
అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. చిన్న పత్రికల మనుగడ, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సంఘటితంగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**అనంతపురం జిల్లా కమిటీ ఎన్నిక వివరాలు ఇలా**
గౌరవ అధ్యక్షుడిగా శంకర్ ప్రసాద్ (తెలుగోడు), అధ్యక్షుడిగా ఉద్దండం చంద్రశేఖర్ (ధర్మవిజేత), ఉపాధ్యక్షులుగా లోకేష్ (అనంత కోకిల), మనం రామాంజినేయులు, జోడు రమేష్ (కదిలించే వార్త), ప్రధాన కార్యదర్శిగా కే. శ్రీరాములు (నారీ భేరి), సహాయ కార్యదర్శులుగా ప్రసాద్ (బహుజన వేదిక), నాగేంద్ర (అనంత కళ వేదిక), శరత్‌కుమార్ రెడ్డి (అక్షర ప్రభ), కోశాధికారిగా జీ. ఆనంద్ (అక్షయ న్యూస్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్ సుబ్బయ్య, సంజీవ్ రెడ్డి (సాయంకాలం), భూపాలం సతీష్‌కుమార్ (వినియోగ దర్శిని), భాస్కర్ (జానసూర్య), భాస్కర్ (మనం), నరసింహమూర్తి (నలివేటి ఎక్స్‌ప్రెస్), హరికృష్ణ (అనంత సూర్య), బాలరాజు (జన సూర్య) ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సిరిసల సురేష్ (నేషలిస్ట్ హబ్) ఎంపికయ్యారు.

**శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ వివరాలు ఇలా**
గౌరవ అధ్యక్షుడిగా ఎన్. నారాయణ (రాయల్ న్యూస్ పక్షపత్రిక), అధ్యక్షుడిగా బి. రవీంద్రనాయక్ (వాయిస్ ఆఫ్ విక్టరీ), ప్రధాన కార్యదర్శిగా కే.ఎన్. నాగరాజు (పల్లె జీవనం మాసపత్రిక), ఉపాధ్యక్షులుగా సాకే శ్రీనివాసులు (జనతరంగం డైలీ), కోలా బ్రహ్మయ్య (సంధ్యవేళ సాయంకాలం), సంయుక్త కార్యదర్శిగా పి. మల్లిక (జాబిలి మాసపత్రిక), కోశాధికారిగా పి. మహబూబ్ బాషా (ఆంధ్రప్రతి డైలీ) తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పత్రికల పరిరక్షణతో పాటు వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. పత్రికల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.





# డైట్ విభాగంలో నాణ్యతపై సూపరింటెండెంట్ ప్రత్యేక దృష్టి

### రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని డైట్ విభాగాన్ని పరిశీలించారు. గతంలో డైట్ విభాగంలో చేపట్టిన పనులు పూర్తికావడంతో వాటి పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం డైట్‌లో తయారు చేస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించిన సూపరింటెండెంట్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డైట్ సిబ్బందిని ఆదేశించారు. ఆహారం తయారీ, పంపిణీ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే డైట్‌లో భోజనం చేసే విషయంలో కేవలం విధుల్లో ఉన్న వైద్యులు మాత్రమే భోజనం చేసే విధంగా టోకెన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని డైట్ సిబ్బందికి సూచించారు. డైట్ విభాగం నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లుతో పాటు ఆసుపత్రి అధికారులు, డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తితో దాడి.. హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

### కల్లూరు దర్వాజా హంద్రీ బ్రిడ్జి వద్ద పట్టుకున్న పోలీసులు.. నేరానికి ఉపయోగించిన కత్తి స్వాధీనం

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడిని కర్నూలు 1 టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.



పోలీసుల వివరాల మేరకు.. కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తారి వీధిలో ఈ నెల 17న అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఫయాజ్ బాష ఏ ఫయాజ్ (29) అనే వ్యక్తి షేక్ షఫీపై హత్య చేయాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో షేక్ షఫీ తలకు బలమైన రక్తగాయంతో పాటు చేతికి గాయాలయ్యాయి. బాధితుడి తరపున షేక్ ముంతాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో Cr.No.83/2026 కింద దీచీూ సెక్షన్లు 109(1), 79, 351(2) ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు ఈ నెల 18న సాయంత్రం 6 గంటల సమయంలో కర్నూలు టౌన్ పరిధిలోని కల్లూరు దర్వాజా హంద్రీ బ్రిడ్జి వద్ద ఫయాజ్ బాష ఏ ఫయాజ్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. కేసును సత్వరం ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, 1 టౌన్ సీఐ జి. మారుతి శంకర్, ఎస్ఐ పి. మహమ్మద్ అలీ ఖాన్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధి చెంద కపోవడానికి కారణం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియనే

### కమిషన్లు ఆపితే ఆళ్లగడ్డ అభివృద్ధి చెందుతుంది భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ ఆగష్టు 19 రిపబ్లిక్ న్యూస్**
బుధవారం ఉదయం ఆళ్లగడ్డ పట్టణం లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ అభివృద్ధి చెంద కపోవడానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కారణం అన్నారు నిరుద్యోగ భృతి అన్నారు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ఆళ్లగడ్డ లో యువతను మోసం




చేసింది చాలక ఇపుడు హైదరాబాద్ లోఈ నెల 23 న ఆస్క్ అఖిల ప్రోగ్రామ్ ఏర్పాటుచేశారు హైదరాబాద్ లో వుండేయువత ను కూడా మోసం చేయాలనీ చూస్తున్నారని ఆళ్లగడ్డ లో ఫ్యాక్టరీలు రావాలంటే బయపడుతున్నారని ఒక ఇల్లు కట్టుకోవాలన్నా ట్రాక్టర్ ఇసుక 7500అమ్ముతుంన్నారని కంకర, మట్టి అన్నిటిలో కమిషన్ ఇచ్చుకోవాల్సి వస్తోందని పెద్ద కందుకూరులో ఒక రైతుతన పొలం రిజిస్ట్రేషన్కు ఏర్పాటు చేసుకుంటే రాత్రికి రాత్రి అతని ఆన్లైన్లో పేరు లేకుండా చేశారాని ఆ రైతు సబ్రిజిస్టర్ ఆఫీసులో అడిగితే ఆడికి వెళ్లి కలిసి రాపో అన్నారంట. ఆళ్లగడ్డ శిల్పకళకు వేదిక కానీ ఒక టన్ను రాయి దించుకోవాలంటే కమిషన్ ఇవ్వాలి. ఆళ్లగడ్డ లో ఎంతో మంది కోళ్ల ఫార్మలు పెడుతున్నారు వాళ్లకు మట్టి, ఇసుక, కంకర, ఏది తోలలన్న కమిషన్ ఇవ్వాలి ట్రాన్స్ఫార్మర్ కావాలన్నా కమిషన్ ఇవ్వాలి. అన్ని ఇచ్చాక ఇక ప్రారంభించుకోవాలంటే కాదు మళ్ళీ ఆడ కమిషన్ ఇవ్వాలి ఇలా కమిషన లు ఇచ్చుకుంటూ పోతే ఆళ్లగడ్డ ఎలా అభివృద్ధి చెందుతుందో ఎమ్మెల్యే చెప్పాలి ముందు మీరు కమిషన్ లు వాసులు చేయడం ఆపండి అప్పుడు ఆళ్లగడ్డ అభివృద్ధి చెందుతుందని. ఆళ్లగడ్డ ను చూసి అందరూ నవ్వుతున్నారని ఆళ్లగడ్డ అభివృద్ధి కావాలంటే కమిషన్లు వసులు చేయడం ఒక్కటే మార్గమని భూమా కిషోర్ రెడ్డి అన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

### : జిల్లా ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు, ఐపీఎస్.

**రేణిగుంట ఆగష్టు :19(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో గౌరవ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు, తిరుపతి తీర్పు వెలువరించింది.




మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన ఎం. రవినాయక్ (25), అనంతపురం బస్టాండ్ సమీపంలోని ఎస్టీ కాలనీ, మరియు కె. బాలసుబ్రహ్మణ్యం (52), వడమాలపేటలను దోషులుగా నిర్ధారించిన న్యాయస్థానం, ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున జరిమానా విధించింది.
అదనంగా, దీచీూ సెక్షన్ 23 ప్రకారం ఆరు రోజుల కమ్యూనిటీ సర్వీస్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు 19-08-2026 నుండి 24-08-2026 వరకు రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్, బజార్ వీధి మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, నిర్వహణ పనులు చేపట్టాలని ఆదేశించింది. ఈ పనులను రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పర్యవేక్షించడంతో పాటు, కమ్యూనిటీ సర్వీస్ పూర్తయిన అనంతరం ఫొటోలతో కూడిన నివేదికను 25-08-2026 ఉదయం 10:30 గంటలలోపు న్యాయస్థానానికి సమర్పించాల్సి ఉంటుంది.
జిల్లా ఎస్పీ సందేశం ఇస్తూ: మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారుడితో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ఏమాత్రం ఉపేక్షించబోమని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఉద్యోగాల కల్పన ఉత్తిదే ..నా

**ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌కుమార్**

**నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వాల వైఫల్యం -ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థుల భవితకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పన ఉత్తిదే .. నా అంటూ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గండాల సంతోష్‌కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధనుంజయ్, సంతోష్‌కుమార్ మాట్లాడుతూ 'బద్లావ్ జరూరీ హైదేశ్‌కో బచావో, మోడీ హటావో' నినాదంతో దేశవ్యాప్తంగా యువత సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ ప్రభుత్వం దేశ యువతకు హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టులపై శాఖల వారీగా పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేసి, వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవకతవకలను అరికట్టి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నీట్ సహా అన్ని పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, ప్రభుత్వ వైద్య కళాశాలలు, అనుబంధ ఆసుపత్రులను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను నిలిపివేయాలని కోరారు.

అనంతపురం జిల్లాలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గౌని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, రాష్ట్రంలో ఏటా నాలుగు లక్షల ఉద్యోగాల హామీలను అమలు చేయాలని, రూ.3 వేల నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు దేవేంద్ర, రియాజ్‌ఖాన్, ఎం.ఆనంద్, బండారి తేజ, రాంబాబు, నవీన్‌బాబు, లోకేష్, బండారి ప్రసాద్, శేమి పుల్ల, అశోక్, వంశీ, షమీవుల్లా, గణేష్, హుస్సేన్, వలి, వర్ధన్, సన్నీ, అనిల్, విష్ణు, గణేష్, సర్మాష్, నాని, అభి, బాలాజీ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు మరింత ప్రోత్సాహం

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాప్ ఛైర్మన్ రవినాయుడు,**

**శాప్ ఎండీ భరణి ఐఏఎస్‌లను కలిసిన ఎమ్మెల్యే**

**ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి ప్రతిపాదన**



**విజయవాడ/అనంతపురం, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా విజయవాడలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ భరణి ఐఏఎస్‌లను ఆయన కలిశారు. నియోజకవర్గంలోని యువత, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మెరుగైన క్రీడా మౌలిక వసతులు, శిక్షణ సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఇందుకోసం అనువైన స్థలాన్ని గుర్తించి సమగ్ర ప్రతిపాదన రూపొందించడంతో పాటు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక యువత, క్రీడాకారులకు నిత్య శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడలతో యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ప్రతిపాదనపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సానుకూలంగా స్పందించారు. మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రెరా అనుమతి లేని వెంచర్ల జోలికి వెళ్లొద్దు

**ప్లాట్ల కొనుగోలుకు ముందు రెరా నమోదు తప్పనిసరిగా పరిశీలించాలి**

**ప్రాజెక్టులు, ఏజెంట్లు నిబంధనల మేరకు నమోదు చేసుకోవాలి**

**కొనుగోలుదారుల ప్రయోజనాల పరిరక్షణే రెరా లక్ష్యం: చైర్మన్ శివారెడ్డి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)** రెరా అనుమతి, నమోదు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు ఎదుర్కొనవద్దని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) చైర్మన్ శివారెడ్డి ప్రజలకు సూచించారు. రియల్ ఎస్టేట్ ఆస్తులు కొనుగోలు చేసే సమయంలో సంబంధిత ప్రాజెక్టుకు రెరా అనుమతి, నమోదు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.కర్నూలులోని హోటల్ కె. ఫార్చ్యూన్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో రెరా నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు, డెవలపర్లు, ఏజెంట్లు, ఇంజినీర్లు, వాస్తుశిల్పులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శివారెడ్డి రెరా చట్టం, నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు, కొనుగోలుదారుల హక్కులపై అవగాహన కల్పించారు.రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు కొనుగోలుదారుల ప్రయోజనాలను పరిరక్షించడమే రెరా ప్రధాన ఉద్దేశమని శివారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు తమ ప్రాజెక్టులను ఏపీ రెరాలో నమోదు చేసుకోని నిర్మాణదారులు, డెవలపర్లు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్ల నమోదు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు.ప్లాట్లు, ఇళ్లు లేదా ఇతర రియల్ ఎస్టేట్ ఆస్తులు కొనుగోలు చేసే ముందు సంబంధిత ప్రాజెక్టు రెరాలో నమోదైందా? లేదా? అనేది ముందుగా తెలుసుకోవాలని కొనుగోలుదారులకు సూచించారు. రెరా నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రాజెక్టులను మాత్రమే ఎంపిక చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే వివాదాలు, ఆర్థిక నష్టాలను కొంతవరకు నివారించవచ్చన్నారు.రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన చట్టాలు, నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు విధానం, కొనుగోలుదారుల హక్కులపై ప్రజలు, డెవలపర్లు, ఏజెంట్లకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. రెరా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**బీసీల రాజకీయ సాధికారతకు బాటలు -కేబినెట్ నిర్ణయంపై వెంకట శివుడు యాదవ్ హర్షం**



**గుత్తి ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్):** బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని మాజీ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం ఆ వర్గాల రాజకీయ సాధికారతకు మరింత బలం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయంతో బీసీల్లో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశానికి ఆమోదం లభించడం శుభపరిణామమని వెంకట శివుడు యాదవ్ పేర్కొన్నారు. అనంతరం అసెంబ్లీలో చర్చించి బిల్లును రూపొందించి రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ఎన్టీఆర్ హయాంలో 20 శాతం**

టీడీపీ ఆవిర్భావం అనంతరం బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించేందుకు ఎన్టీ రామారావు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని వెంకట శివుడు యాదవ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. అనంతరం 1995లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. దీంతో గ్రామస్థాయి నుంచి బీసీలకు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం మరింత పెరిగిందన్నారు.

**తగ్గించిన రిజర్వేషన్లతో అన్యాయం**

2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24.1 శాతానికి తగ్గించడంతో సుమారు 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలు దెబ్బతిన్నాయని వెంకట శివుడు యాదవ్ ఆరోపించారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గడం వల్ల ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా కేబినెట్ ఆమోదం తెలపడం బీసీలకు ఎంతో మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు.

**రాజకీయ చైతన్యానికి ఊతం**

34 శాతం రిజర్వేషన్ల అమలుతో బీసీల్లో రాజకీయ చైతన్యం మరింత పెరుగుతుందని వెంకట శివుడు యాదవ్ అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో బీసీ వర్గాలకు మరిన్ని రాజకీయ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం బలపడటంతో పాటు బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు, కూటమి ప్రభుత్వానికి బీసీల తరఫున వెంకట శివుడు యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రాజకీయ సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్‌లో ఆ వర్గాల అభివృద్ధికి మరింత ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి

**ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది? ఏఐవైఎఫ్**

**ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)** దేశాన్ని నిరుద్యోగ దేశంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో మార్పు రావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోతే పాలకులను రాజకీయ నిరుద్యోగులుగా మార్చే స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు "మార్పు కావాలి.. మార్పు రావాలి" అనే నినాదంతో ఏఐవైఎఫ్ చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయినా ఆ హామీ అమలు కాలేదని శ్రీనివాసులు విమర్శించారు. బ్యాంకింగ్, రైల్వే, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, ఓడరేవులు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడం ద్వారా ఉపాధి అవకాశాలను తగ్గిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగాలు కల్పించలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించినా, రెండేళ్లు పూర్తయినప్పటికీ హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటి భర్తీకి తగిన నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెబుతున్నారని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో నిరుద్యోగ యువతకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యపై స్పందించి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే సెప్టెంబర్ 1న "చలో ఢిల్లీ" కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వాలను నిలదీస్తామని శ్రీనివాసులు హెచ్చరించారు.

**ఓర్వకల్లు పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి**

ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు బీసన్న, రాజీవ్, రాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లా తీవ్రంగా వెనుకబడిన ప్రాంతంగా ఉన్నప్పటికీ ఓర్వకల్లును పారిశ్రామిక కారిడార్, పారిశ్రామిక హబ్ అంటూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. అయితే అక్కడ ఏర్పాటవుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు తగిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాకు చెందిన పారిశ్రామిక శాఖ మంత్రి, జిల్లా ప్రజాప్రతినిధులు ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా యువతకు అన్యాయం చేసినట్టేనని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య, అంజిత్, రాజు, సిద్దు, ఉపేంద్ర, రవి, చిన్న తారక్, నగర నాయకులు చంటి, శ్రీకాంత్, అఖిల్, కాసిం, హుస్సేన్, రవి, వీరయ్య, భద్రకుమార్, ప్రభాకర్, రవితేజ, సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే ఇంటికే!

**పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవు: కమిషనర్ చల్లా ఓబులేసు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)** విధుల పట్ల అలసత్వం, క్రమశిక్షణారాహిత్యం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారి సేవలు నగరపాలక సంస్థకు అవసరం లేదని స్పష్టం చేశారు.

ఆయన పాతబస్తీ, జొహరాపురం, ఏ.క్యాంపు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చిత్తారివీధిలో దోమల నివారణకు చేపడుతున్న లార్వీసైడ్ మందు పిచికారీని పరిశీలించి, కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల సీజ్ చేసిన చిన్న, పెద్ద కబేళాలను కూడా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి భోజన నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

**డ్రైవర్‌పై చర్యలకు ఆదేశం**

6వ వార్డు చిన్న కబేళా వద్ద చెత్తతో కూడిన ట్రాక్టర్‌ను రహదారిపైనే నిలిపి ఉంచడంతో కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. మరో ట్రాక్టర్‌తో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న విషయాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను వివరాలు అడగగా, డ్రైవర్ రాము విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, దీంతో చాలా కాలంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

దీనిపై వెంటనే వ్రాతపూర్వక నివేదిక సమర్పించాలని, డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

**నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**

పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. ఆప్కాస్ కార్మికులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తొలగింపు చర్యలు, రెగ్యులర్ సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి సమయంలో అనవసరంగా గుంపులుగా చేరి ముచ్చట్లు పెట్టడం, అనుమతి లేకుండా సెలవులకు వెళ్లడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.

ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించి, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆర్. రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలు ప్రారంభం

**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2026-27 విద్య సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ దూరవిద్య కోర్సులలో ప్రవేశాలను ప్రారంభించినది. ఈ మేరకు అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్, 02 ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులకు ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. పి పద్మశ్రీ తెలిపారు.

**ఇంటేర్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన వారు అర్హులు**

ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ శ్రీరాములు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరశీలో దూరవిద్య విధానంలో బీఏ, బీకామ్ , బీఎస్సి, బీ.ఎల్.ఎ.ఎస్.ఈ తో పాటు మొత్తం ఆరు ప్రోగ్రాములు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిగ్రీ ప్రవేశాలు కోరుకొనే అభ్యర్థులు ఈకోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇంటేర్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు.

# మూగబోయిన విప్లవ పాట

**సాంస్కృతిక ఉద్యమ నేత చంద్రప్ప మృతి**

**విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు**

**న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్**

**అరుణోదయ నాయకుడికి విప్లవ జోహార్లు**

**సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నివాళి**

**అనంతపురం క్రైమ్, ఆగస్టు 19,( రిపబ్లిక్ న్యూస్ ):**
అరుణోదయ సమాఖ్య నిర్వహించే సాంస్కృతిక విప్లవ సాహిత్యం ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూగబోయింది. వంగపండును ఆదర్శంగా తీసుకొని విప్లవ సాహిత్యం కొనసాగిస్తున్న జూనియర్ వంగపండు (చంద్రప్ప) బుధవారం తెల్లవారుజామున బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు. చంద్రప్ప వంగపండు లాగా తలకు ఎర్రటి తువాల్ కట్టుకొని, భుజాన గొంగడి వేసుకొని, చేతిలో వెదురు కట్ట తీసుకొని, కాళ్లకు గజ్జలు కట్టుకొని 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో విప్లవ సాహిత్యంలోనే కొనసాగారు. కుటుంబ నేపథ్యంగా ఎన్నో సమస్యలను, కష్టాలను ఎదుర్కొని నిజజీవితంలో కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి కామ్రేడ్ చంద్రప్ప అని చెప్పవచ్చు. పార్టీ ఆదేశాల మేరకు వంగపండు వేషధారణలో చంద్రప్ప సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. అరుణోదయ



సాంస్కృతిక ఉద్యమ నేత చంద్రప్ప

సాంస్కృతిక బృందాన్ని ఏకతాటిపై నడిపించిన వ్యక్తి చంద్రప్ప. అలాంటి చంద్రప్ప మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అని పార్టీ పేర్కొంది.

**న్యూడెమోక్రసీ అనంతపురం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి**
అరుణోదయ నాయకుడు చంద్రప్ప మృతి విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు అని న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుడు, విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో క్రియాశీల కార్యకర్త కామ్రేడ్ చంద్రప్ప మృతి పట్ల సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అనంతపురం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బెంగళూరులో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు చంద్రప్ప మృతి చెందారు. ఆయనకు జిల్లా కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**చంద్రప్ప జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం**
పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఇతర సహచరులకు అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందించేవారని పేర్కొంది. వృత్తిరీత్యా తాపీ మిస్టరీగా పని చేసుకుంటూ జీవనం సాగించినప్పటికీ అరుణోదయ సమాఖ్య కార్యకలాపాలకు నిరంతరం సేవలందించారని తెలిపారు. సాధారణ జీవితం గడుపుతూ ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక ఉద్యమానికి అంకితమైన చంద్రప్ప జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కమిటీ పేర్కొంది. ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపింది. ఆయన మృతితో కుటుంబ సభ్యులతో పాటు సహచరులు, విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు ఏర్పడిందని పేర్కొంది. చంద్రప్ప ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అనంతపురం జిల్లా కమిటీ కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ తెలిపారు.

## కొత్తపేట ఎక్స్ రోడ్ భూపతిపూర్ మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి అనుకుంటా మహేష్అనే యువకుడు మృతి నేత్రదానం చేసిన మహేష్ కుటుంబీకులు





**రాయికల్ మండలం ఆగస్టు,19( రిపబ్లిక్ న్యూస్)**
వడ్డెర కాలానికి చెందిన అనుకుంటా మహేష్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులు మానవత దృక్పథంతో ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి నేత్రాలను దానం చేశారు మహేష్ కళ్ళ ద్వారా మరో ఇద్ధరి జీవితంలో వెలుగు నింపి గొప్ప నిర్ణయం కుటుంబ సభ్యులు గ్రామ స్నేహితులు కన్నీరు మున్నీరవుతూ అభినందించారు
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట ఎక్స్ రోడ్ భూపతిపూర్ మార్గమధ్యంలో ఈరోజు జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో రాయికల్ మండలంలోని కొత్తపేట వడ్డెర కాలనీకి చెందిన అలకుంట మహేష్ అని యువకుడు మృతి చెందాడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో మహేష్ వాహనం కింద చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు ఈ ఘటనతో వడ్డెర కాలనీలో విషాదఛాయలు అలుము కొన్నాయి శోకసముద్రంలో మునిగిపోయారు

# ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయండి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి**

**24, 25 తేదీల్లో నెల్లూరులో సమావేశాలు**

**ప్లీనరీకి సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ**

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 19,(రిపబ్లిక్ న్యూస్):**
అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి పిలుపునిచ్చారు. ఆగస్టు 24, 25 తేదీల్లో నెల్లూరు నగరంలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్లీనరీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

**హాస్టళ్ల సమస్యలు వెలుగులోకి రాకుండా సర్క్యులర్ జారీ**
ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే జీవో నం.77ను రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పిస్తామని మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచడంలో



ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని పృథ్వి ఆరోపించారు. హాస్టళ్లలో విద్యార్థుల సమస్యలు వెలుగులోకి రాకుండా విద్యార్థి సంఘాలను అనుమతించకూడదంటూ సర్క్యులర్ జారీ చేయడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి గొంతును అణచివేసే విధానాలను అవలంబించకూడదని పేర్కొన్నారు.

**వార్డెన్, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**
రాష్ట్రంలోని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించకుండా విద్యా వ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధ్యాయులతో పాటు సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, కళాశాలల్లోని ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి**
పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పృథ్వి కోరారు.



బకాయిలు పేరుకుపోవడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలని కోరారు.
విద్యార్థుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించడంతో పాటు ప్రభుత్వంపై పోరాటాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే రాష్ట్ర ప్లీనరీ ప్రధాన ఉద్దేశమని పృథ్వి తెలిపారు. ఉపాధ్యాయ, వార్డెన్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీ, రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు తదితర డిమాండ్లపై ప్లీనరీలో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై జరిగే ఈ సమావేశాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో ఏఐఎస్‌బీ నాయకులు గౌతమ్, ఇంతియాజ్, మనోహర్, మంజు, సాయినాథ్, మహేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపూర్ గ్రామ మార్కండేయ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా కట్టెకోల రాజ్ కుమార్ నేత

**రాయికల్ మండలం ఆగస్టు,18( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ పద్మశాలి సేవ సంఘం మార్కండేయ యూత్ అధ్యక్షునిగా కట్టెకోల రాజ్ కుమార్ నేత ఉపాధ్యక్షులుగా జక్కుల సతీష్ నేత కార్యదర్శి కటకం లోకేష్ నేత, కోశాధికారిగా పోగా రాజ్ కుమార్ నేత సంయుక్త కార్యదర్శి వాసాల రంజిత్ కుమార్ నేత లను ఎంపిక చేశారని పద్మశాలి యూత్ అధ్యక్షులు కట్టెకోల రాజ్ కుమార్ నేత తెలిపారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ యువకులను అన్ని కార్యక్రమాలలో అధిగమించే విధంగా సామాజిక కార్యక్రమాలు పాల్గొనే విధంగా చేస్తామని ఆయన అన్నారు



## కుమ్మరి పెల్లిలో తునికి జయ నాగరాజు,బొప్పారపు కమల బాలరాజు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ మండలం ఆగస్టు,19( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో తునికి జయ నాగరాజు,బొప్పరపు కమల బాలరాజు ,మాధురి సాయి, జగిత్యాల మండలం సోమనపల్లి మాజీ సర్పంచ్ అంజన్న నూతన గృహప్రవేశానికి అలాగే తిప్పన్నపేట నాయకులు లైశెట్టి శేఖర్, అల్లిపూర్ గ్రామానికి చెందిన బసవేణి లావణ్య గంగరాజశ్ గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై చీరలు కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అనేది పేదలకు ఒక వరం లాంటిదని గతంలో డబుల్ బెడ్రూంలో కన్నా ఈవి అనుకూల విధంగా కట్టుకునే వారికి ఎంతో ఆమోదయోగ్యం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సుర జగన్, సతీష్ రావు, పవన్, పోషాలు ,రవీందర్ రెడ్డి,అనుపురం శ్రీనివాస్,భూమయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం హరీష్ అంజిరెడ్డి, దోబ్బల వేణు, ఎం ఏ మొఖిద్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, మహిళా నాయకురాలు స్పందన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే బూతులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి. -అఖిలపక్ష సమావేశంలో తల్లెం భరత కుమార్ రెడ్డి.







**రైల్వే కోడూరు ఆగస్టు 19 రిపబ్లిక్ న్యూస్.**
ఎన్నికల సమయంలో ఒక కుటుంబానికి సంబంధించిన కుటుంబీకులందరి ఓట్లు ఒకే బూతులో వేసేలా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్, గుంతకల్లు డి ఆర్ యు సి సి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కోరారు, రైల్వే కోడూరు తాసిల్దారు కార్యాలయంలో బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ ఆర్ ఓ శోభన్ బాబు, తాసిల్దార్ అమర్నాథ్ లను కోరారు
ఒక కుటుంబంలో ఓటర్లు ఒక బూతులో కొన్ని ఇంకో బూతులు కొన్ని అభ్యంతరంగా ఉన్నాయని ఈ విధానానికి స్వస్తి పలికి ఒక కుటుంబం ఓటర్లు ఒకే బూతులు వేసేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఓటర్లు కోరుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు, రైల్వే కోడూరు నియోజకవర్గం లో 1,80017 ఓట్లకు గాను 269 బూత్ లో సుమారు 39,465 నోటీసులు ఓటర్లకు ఇచ్చారని, ఈరోజుటి వరకు 24, 610 నోటీసులు ఇవ్వడం జరిగింది, ఇంకా 14,855 నోటీసులు ఇవ్వవలసి ఉందన్నారు , అందరికీ నోటీసులు అందజేసి, ఓటర్లకు స్లాట్లు ఏర్పాటు చేసి, అందుబాటులో లేని ఓటర్లకు వర్చువల్ గా వీడియో రూపంలో అవకాశం కల్పించాలని భరత్ కుమార్ రెడ్డి కోరారు, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ ఒక బూత్ పరిధిలో ఉన్న ఓటర్లందరికి అదే బూతులు ఓట్లు వేసేలా తీసుకోవాలని ఈ బూతులో కొందరిని ఇంకో బూతులో కొందర్నీ మార్చే ప్రక్రియకు స్వస్తి పలికి బూత్ పరిధిలోని వారందరినీ అదే బూత్ లో ఓటర్లగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు తిప్పన నాగభూషణం, రంగనాయకులపేట బూతు ఇంచార్జ్ రత్తయ్య, గంధం చంద్రశేఖర్, టిడిపి నాయకుడు జయప్రకాష్, బిజెపి నాయకుడు సురేష్ సిపిఐ నాయకుడు చిన్నయ్య, జనసేన నాయకుడు ముత్యాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రలో పోలీసులు ప్రజలకు అవగాహన సదస్సు.

**రౌడీ షీటర్లకు హెచ్చరిక. - డీఎస్పీ శ్రీనివాసరావు.**





**రైల్వే కోడూరు ఆగస్టు 19 రిపబ్లిక్ న్యూస్.**



పల్లె నిద్రలో భాగంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అందరూ కృషి చేయాలని నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని డీఎస్పీ శ్రీనివాసరావు గ్రామస్తులకు సూచించారు, ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఓబులవారిపల్లె మండలంలోని వై.కోట గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ, హింసాత్మక ఘటనలకు తావులేకుండా సజావు గా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో అలజడి సృష్టించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా కఠిన చర్యలు ఉంటాయన్నారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరిం చారు. గ్రామాల్లోని రౌడీషీటర్లు, ట్రబుల్ మేకర్స్ పై చట్టప్రకారం బైండోవర్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,గ్రామ ప్రజలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలు నియమ నిబంధనలు, చైన్ స్నాచింగ్, శక్తి యాప్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు, విద్యార్థులు ఆకతాయిల నుండి తమకు ఎదురయ్యే సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు గ్రామాల్లో ప్రజలకు సమస్యలు ఎదురైతే అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలు విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు తో పాటు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం.







**రైల్వేకోడూరు ఆగస్టు 19 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం కటికం వారి పల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు,
ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి ప్రత్యేక పూజా కార్యక్రమాం లో పాల్గొని, శ్రీ వేణుగోపాలస్వామి వారికి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ మాతా శ్రీ లీలావతి భక్తులు కూటమి నేతలు,ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు -జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను వివరించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
విజయవాడ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బంది నియామకం, శిక్షణ, భద్రతా ఏర్పాట్లు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్షించారు.ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని కమిషనర్ పేర్కొన్నారు. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశానికి ముందుగానే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది శిక్షణ తదితర ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ను సమర్థవంతంగా వినియోగించి ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, స్వీప్ కార్యక్రమాలు, పరిశీలకుల నియామకం, నామినేషన్లు, నోటీసులు తదితర ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, లోపాలు, గ్యాప్‌లను ముందుగానే గుర్తించి పరిష్కరించాలన్నారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి దశకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని సిబ్బంది, ఎన్నికల సామగ్రి, రవాణా, భద్రత తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్ (ఏఎమ్ఎఫ్) అందుబాటులో ఉండేలా ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

**జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను వివరించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాకు సుమారు 3,500 బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఒక ఎంపీడీవో పోస్టును భర్తీ చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బందికి శిక్షణ, ఎన్నికల విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను నిబంధనల ప్రకారం చేపడుతున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలు, గ్యాప్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పూరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని, తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ఎన్నికల ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని తెలిపారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి, డీపీఓ భాస్కర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, అడిషనల్ కమిషనర్ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి కథనంపై టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ తీవ్ర ఆగ్రహం

### టీడీపీపై నిరాధార ప్రచారాన్ని మానుకోవాలి

### బీసీ మహిళగా పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నందుకే వైసీపీ తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోంది: గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
జిల్లా తెలుగుదేశం పార్టీపై సాక్షి దినపత్రికలో ప్రచురితమైన తప్పుడు, నిరాధార కథనాలను టీడీపీ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు సంబంధించిన సాక్షి పత్రిక, చానళ్ల ద్వారా తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేయించడం సరికాదని ఆమె మండిపడ్డారు.
తాను జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని కృష్ణమ్మ తెలిపారు. జిల్లా శాసనసభ్యులు, ఇన్‌చార్జిలు, మంత్రివర్యులతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.తమ పార్టీ కార్యక్రమాలు, నాయకుల మధ్య ఉన్న సమన్వయాన్ని వైసీపీ జీర్ణించుకోలేకనే ఇలాంటి నిరాధార కథనాలను ప్రచారం చేయిస్తోందని ఆమె ఆరోపించారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందనే భయంతోనే వైసీపీ ఇటువంటి దుష్ప్రచారానికి పాల్పడుతోందని విమర్శించారు.
త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక వైసీపీ తప్పుడు ప్రచారాలను ఆశ్రయిస్తోందని కృష్ణమ్మ అన్నారు. ముఖ్యంగా ఒక బీసీ మహిళ పార్టీ నాయకత్వంలో ఎదుగుతూ ముందుకు సాగడాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి ప్రచారాలు చేయించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఇకపై కూడా ఇలాంటి నిరాధార, తప్పుడు కథనాలను ప్రచురిస్తే తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని కృష్ణమ్మ హెచ్చరించారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ పై నాగేశ్వరరావు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. నాగేంద్ర, డైరెక్టర్లు ఎల్వీ ప్రసాద్, విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, పోతురాజు రవికుమార్, సత్రం రామకృష్ణుడు, వెంకట్ రాముడు, మాలిని, డాక్టర్ ప్రవీణ్, కుంపటి కృష్ణుడు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో లింగాల ప్రతిష్ఠ

### కర్నూలులో వైభవంగా ద్వాదశ లింగ ప్రతిష్ఠా మహోత్సవం

### రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**కల్లూరు ప్రతినిధి,ఆగస్టు 19(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలోని కర్నూలుబెంగళూరు రోడ్డుకు సమీపంలోని రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో శ్రీ నారాయణి ప్రత్యంగిరా సేవాసదన్ ఆధ్వర్యంలో ద్వాదశ రాశ్యాత్మక జ్యోతిర్లింగ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీచక్ర సహిత బృహత్ మరకత శివలింగంతో పాటు ద్వాదశ రాశులను అనుసరించి 12 శివలింగాల ప్రతిష్ఠ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
భగవత్ప్రేరణతో ధర్మ స్థాపన, ప్రజల సుఖసంతోషాలు, ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో ఈ మహోత్సవాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కీర్తిశేషులు పతంగి నరసింహయ్య శర్మ, పతంగి వెంకటసుబ్బయ్య శర్మ, పతంగి విష్ణుమూర్తి శర్మల ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పతంగి లక్ష్మీనారాయణ శర్మ, పతంగి ఉపేంద్రనాథ శర్మ వెల్లడించారు.నాలుగు రోజుల పాటు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకాలు, మూలమంత్ర జపాలు, దీక్షా హోమాలు, రుద్రహోమాలు, మహాస్నపనం, యంత్రాభిషేకాలు, గర్తన్యాస పూజలు, నూతన విగ్రహాలకు విశేష రుద్రాభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటలకు వేద పండితుల ప్రవచనాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ, నోరి నారాయణమూర్తి తదితరులు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించినట్లు తెలియజేశారు.శ్రీ చిదానందేశ్వర స్వామివారి మరకత శ్రీచక్ర శివలింగ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, సమృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరంబీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు ధర్మగౌడ్ మాట్లాడుతూ ధర్మ స్థాపన, ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ పవిత్ర ప్రతిష్ఠా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి నెలా మాస శివరాత్రి సందర్భంగా శ్రీ చిదానందేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కర్నూలు నగర ప్రజలు, భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, నేత్రోన్మీలనం, ప్రాణప్రతిష్ఠ, మహాధనబలి, ప్రథమ పూజ, మహాపూర్ణాహుతి, వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలతో మహోత్సవాన్ని ఘనంగా ముగించామన్నారు. భక్తులు, దాతలు, నిర్వాహకుల సహకారంతో లింగాల ప్రతిష్ఠా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ మహోత్సవానికి కర్నూలు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది అని అన్నారు.

# జయహో బీసీ నినాదం కాదు.. టీడీపీ విధానం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం హర్షణీయం

### చంద్రబాబు నిర్ణయంపై టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హర్షం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షించదగ్గ పరిణామమని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. కర్నూలులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు బీసీల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేందుకు కృషి చేశారని తెలిపారు."తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ.. బీసీలు అంటే తెలుగుదేశం" అనే విధంగా పార్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఆమె అన్నారు.
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడంతో స్థానిక సంస్థల్లో వేలాది మంది బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోయారని ఆది కృష్ణమ్మ ఆరోపించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన గత ప్రభుత్వం వారి సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.
2024 ఎన్నికల సమయంలో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.
మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని కూడా ఆమె గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలు, ఇతర బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో టీడీపీ ముందుంటుందని అన్నారు.ఇటీవల రాష్ట్ర శాసనమండలికి బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యకు అవకాశం కల్పించడం ద్వారా పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందని తెలిపారు.
అనంతరం బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. నాగేంద్ర, జిల్లా టీడీపీ బీసీ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కైపా పద్మలతారెడ్డి తదితరులు మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతించారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ టీడీపీ ఒక్కటేనని పేర్కొన్నారు.
అనంతరం కర్నూలులోని విశ్వేశ్వర సర్కిల్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు జై జగదీష్, దాశెట్టి శీను, పోతురాజు రవికుమార్, నరసింహులు, హనుమంతరావు చౌదరి, కుంపటి కృష్ణుడు, మద్దిలేటి, విజయకుమార్, కె. లక్ష్మీనారాయణ, ఎల్.వి. ప్రసాద్, వెంకటరాముడు, ఎల్లప్పతో పాటు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతలో డ్రైవర్లదే కీలక పాత్ర




**నంద్యాల క్రైం, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని జిల్లా పర్యాటక శాఖ అధికారి డాక్టర్ ఏ. సునీల్ కన్నా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో టాక్సీ, బస్సు, ఆటో డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రాలకు వచ్చే యాత్రికులతో మర్యాదగా వ్యవహరించడం, వారి అవసరాలను తీర్చడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.
పర్యాటక శాఖ శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త బి. జస్వంత్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సేవలందించే డ్రైవర్లకు అవగాహన కల్పించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. తిరుపతికి చెందిన అధ్యాపకులు డాక్టర్ వి. తిమ్మప్ప, భార్గవి, శివరామకృష్ణలు పర్యాటకులతో వ్యవహరించే విధానం, ప్రమాదాల సమయంలో స్పందించే తీరుపై శిక్షణ ఇచ్చారు. అనంతరం డ్రైవర్లకు ధ్రువపత్రాలు అందజేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
బుధవారం, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల విభాగ సూపరిండెంట్ గఫార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌లి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై, పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అలాగే అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, రాష్ట్ర స్థాయికి పంపాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు సూచించారు. ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లుఅభ్యంతరాల పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగా ఖరారు చేయాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఎన్నికల విభాగ సూపరిండెంట్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యా వ్యవస్థలోనేకొనసాగించాలి

**జీవో 97 ను రద్దు చేయాలి పి డి ఎస్ యు డిమాండ్**



**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
పాలిటెక్నిక్ విద్యను లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్జి/స్కిల్ డెవలప్మెంట్ శాఖ పరిధిలోకి తీసుకురావాలనే ప్రభుత్వ ప్రతిపాదనను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పాలిటెక్నిక్ విద్యను కేవలం ఉద్యోగం కోసం అందించే నైపుణ్య శిక్షణగా పరిగణించడం సరికాదని కళాశాల ముందు నిరసన చేయడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్ ఈ గోపాలు సంయుక్తంగా మాట్లాడుతూ . పాలిటెక్నిక్ అనేది మూడు సంవత్సరాల డిప్లొమా స్థాయి సాంకేతిక విద్య. ఇందులో ఇంజనీరింగ్ మాథమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ తో పాటు వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన కోర్ సబ్జెక్ట్స్, లాబొరేటరీస్, వర్క్ షాప్స్ , ఇంజనీరింగ్ డ్రాయింగ్, డిజైన్, ప్రాజెక్ట్, ఇండస్ట్రియన ట్రైనింగ్ వంటి అంశాలు ఉంటాయి. కాబట్టి పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన అకడమిక్ ,మరియు టెక్నికల్ క్యారెక్టర్ ఉంది. లేబర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ శాఖ ప్రధానంగా ఒకేషనల్ ట్రైనింగ్ ట్రేడ్స్ శాతం కోర్సెస్ ఎంప్లాయిబిలిటీ ఇమ్మీడియేట్ జాబ్ ఓరియెంటెడ్ దృష్టి పెడుతుందని దీని ద్వారా విద్యార్థులు చిన్న చిన్న ఉద్యోగాలు మాత్రమే పొందే అవకాశాలు ఉందని వాపోయారు. ఇంజనీరింగ్ విద్యకు పేద మధ్యతరగతి విద్యార్థులు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారుఈ నేపథ్యంలో పాలిటెక్నిక్ విద్యను అదే వ్యవస్థలోకి తీసుకురావడం వల్ల దాని ఉన్నత సాంకేతిక విద్యా స్వభావం క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉంది పాలిటెక్నిక్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు బీటెక్ లేటరల్ ఎంట్రీ ద్వారా చదవడానికి అవకాశాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు మాత్రమే ఉన్నత విద్యను పూర్తి చేసి సమాజంలో ఇంజనీర్లుగా శాస్త్రవేత్తలుగా తయారు కావడానికి అవకాశం ఉందని తెలిపారు.
పాలిటెక్నిక్ విద్యను ఐటిఐ తో ముడి పెట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ ఫ్యాకల్టీ కూడా సర్వీస్ రూల్స్, ఉద్యోగ పదోన్నతి లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. లక్షలాది మంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే విధానాలను విడనాడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు జస్వంత్ .తులసిరామ్. గణేష్ .కార్తీక్. హర్షవర్ధన్. కీర్తన. సలోమి. అశ్విని. మౌనిక. రాకేష్. సలీం. టింబు . ఆకాష్. బాలరాజ్. తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి

**"డబ్బులు ఐదు రెట్లు అవుతాయి" అని ఆశ చూపితే నమ్మొద్దు**

**ఎన్‌టిఎల్ వంటి ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ / టాస్క్ యాప్‌లతో అప్రమత్తంగా ఉండండి**

**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజలు ఆన్‌లైన్ పెట్టుబడులు, మనీ ఎర్నింగ్ యాప్‌లు, టాస్క్ యాప్‌ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సూచించారు. ఎన్‌టిఎల్ యాప్ వంటి ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్, టాస్క్ స్కామ్‌లలో తక్కువ సమయంలో పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు, ఐదు రెట్లు అవుతుందని ఆశ చూపి ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు.

**వాట్సాప్.. టెలిగ్రామ్.. సోషల్ మీడియా ప్రకటనలే మొదటి అడుగు**

సైబర్ నేరగాళ్లు ముందుగా వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను సంప్రదిస్తారు. "కొన్ని నావల్స్ ,యూట్యూబ్ వీడియోలకు,లైక్ చేయండి", "రివ్యూలు రాయండి", "రోజుకు 1,000 నుంచి5,000 వరకు సంపాదించండి" అంటూ ఆకర్షణీయమైన ఆఫర్లు చూపిస్తారు. మొదట చిన్న చిన్న టాస్క్‌లు ఇచ్చిరూ.150, రూ500 వంటి మొత్తాలను బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, యాప్‌పై నమ్మకం కలిగిస్తారు. నమ్మకం వచ్చిన తర్వాత అసలు మోసం మొదలు బాధితుడు నమ్మిన తర్వాత "విఐపి ట్రేడింగ్", "పవర్ బ్యాంక్ పెట్టుబడి", "అధిక రాబడినిచ్చే పెట్టుబడి" వంటి పేర్లతో ఎక్కువ లాభాల కోసం రూ.10,000 నుంచి లక్షల రూపాయల వరకు డిపాజిట్ చేయాలని ఒత్తిడి చేస్తారు. యాప్‌లో పెట్టుబడికి భారీ లాభాలు వచ్చినట్లు చూపిస్తారు. అయితే ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునే సమయంలో అసలు మోసం బయటపడుతుంది.

**"టాక్స్ కట్టాలి.. ఫీజు చెల్లించాలి" అంటూ మరోసారి దోపిడీ**

డబ్బును విత్‌డ్రా చేయాలంటే "కంపెనీ పన్ను", "వ్యక్తిగత ఆదాయపు పన్ను", "ఉపసంహరణ రుసుము", "ప్రాసెసింగ్ రుసుము" వంటి పేర్లతో మరింత డబ్బు చెల్లించాలని కోరుతారు. ఇలా బాధితుల నుంచి మళ్లీ మళ్లీ డబ్బులు వసూలు చేసిన అనంతరం యాప్ పనిచేయకుండా చేయడం లేదా నిందితులు అందుబాటులో లేకుండా పోవడం వంటి పరిస్థితులు ఏర్పడవచ్చు.

**ప్రజలు తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సినవి**

తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడులను గుడ్డిగా నమ్మవద్దు. తెలియని వ్యక్తులు పంపే యాప్‌లు, ఏపికే ఫైళ్లు, లింక్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. వాట్సాప్, టెలిగ్రామ్, గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఓటిపి, యుపిఐ పిన్, ఏటిఎం పిన్, సివివి, బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకూడదు. యాప్‌లో లాభాలు కనిపిస్తున్నాయని మాత్రమే అది నిజమైన లాభం అని భావించవద్దు. విత్‌డ్రా కోసం ముందుగా పన్ను లేదా అదనపు ఫీజు చెల్లించమని అడిగితే అప్రమత్తం కావాలి.

**డబ్బులు పోయిన వెంటనే 1930కు కాల్ చేయండి**

ఆన్‌లైన్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే కేంద్ర ప్రభుత్వ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే, డబ్బు వెళ్లిన ఖాతాలను గుర్తించి సంబంధిత మొత్తాన్ని హోల్డ్/ఫ్రీజ్ చేయించేందుకు పోలీసులు మరియు సంబంధిత సంస్థలు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. జాతీయ సైబర్ నేరాల నివేదన పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేసి, మోసానికి సంబంధించిన అన్ని ఆధారాలను భద్రపరచాలి. మోసగాళ్ల మొబైల్ నంబర్లు, వాట్సాప్, టెలిగ్రామ్ చాట్ వివరాలు, యాప్/వెబ్‌సైట్ వివరాలు, స్క్రీన్‌షాట్లు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, యుపిఐ, బ్యాంక్ ట్రాన్సాక్షన్ ఐడిలు, చెల్లింపు రసీదులు, మోసగాళ్లు పంపిన లింకులు, ప్రకటనలు ఈ ఆధారాలను సిద్ధంగా ఉంచాలి . అదేవిధంగా బాధితులు వెంటనే తమ బ్యాంకును సంప్రదించి జరిగిన మోసాన్ని తెలియజేసి, సైబర్ క్రైమ్ ఫిర్యాదు ఏసికే నెంబర్ అందజేసి, సంబంధిత మోసపూరిత లావాదేవీపై బ్యాంకు నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు/వివాద పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. "అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభం" అనే ఆశే సైబర్ మోసగాళ్ల ప్రధాన ఆయుధం. ప్రజలు అత్యాశకు లోనుకాకుండా, ఏదైనా ఆన్‌లైన్ పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ యొక్క విశ్వసనీయత, చట్టబద్ధత, పెట్టుబడి విధానం తదితర అంశాలను పరిశీలించాలని ఎస్పీ సూచించారు.

# టి వై జె ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇబ్రహీం

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తానగుల జితేంద్ర రావు సార్ కి, అలాగే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సార్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై నమ్మకం ఉంచి, ఈ యూనియన్‌ను ముందుకు తీసుకెళ్లి, యూనియన్ పేరును మరింత ప్రఖ్యాతి పొందేలా చేయగలననే ఆలోచనతో నాకు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని అందించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే, టి వై జె ఎఫ్ యూనియన్ ఛాంబర్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ సార్ కి కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ యూనియన్‌కు పునాది వేసి, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు బాధ్యత తీసుకున్నందుకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, యూనియన్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. యూనియన్ పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తాను. మీ నమ్మకానికి, ఆశీస్సులకు హృదయపూర్వక ధన్యవాదాలు.



# త్రిపుల్‌ఆర్ భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్





**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో రింగ్ రోడ్డు కు సంబంధించి ట్రిపుల్ ఆర్ భూ సేకరణ ప్రక్రియ పై నేషనల్ హైవేస్, రైల్వే, రెవిన్యూ ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ నియోజకవర్గం వారీగా భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు అవార్డు పాసైన భూముల వివరాలను భూమి రాసి పోర్టల్ లో నమోదు చేయాలని, రైతులకు పేమెంట్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు భూసేకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయడం ద్వారా రింగ్ రోడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయని , తెలిపారు. రైల్వే డబ్లింగ్ వర్క్ మేడ్చల్ టు ముద్గేడ్ వివరాల గురించి. చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ, తూప్రాన్ బావయ్య, నేషనల్ హైవేస్ మేనేజర్ రాహుల్, రైల్వే ఎస్సీ డి ధర్మారావు, రాకేష్‌సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# భీమ్ ఆర్మీ( భారత్ ఏక్తా మిషన్) జహీరాబాద్ పట్టణ నూతన కమిటీ నియామకం







**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ గారి మరియు జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ గారి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నూతన కమిటీ నియామకం జరిగింది . వ్యవస్థలో మార్పు వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని జ్యోతి రావు పూలే గారి జీవిత విధానమే ఆదర్శంగా తీసుకుని భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అడుగులు వేస్తుందని సిద్దు రావణ్ గారు అన్నారు బహుజన రాజ్యమే లక్ష్యంగా మాట్లాడుతూ యువతను కదిలిస్తే బహుజన రాజ్యం వైపే ఓట్లు మన సీట్లు అని యువతను ప్రశంసించారు ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం పాపమైందని బానిసలం కాదు మనం పాలకుల మౌదామని ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్ హుస్సేన్ గారిని నియమించారు. మరియు భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, జైపాల్, రాహుల్, సిద్ధార్థ , రవీందర్ రాంచందర్ , మమ్మద్ ఫరూక్ మహమ్మద్ సద్దాం హుస్సేన్ మహమ్మద్ షఫీ హుస్సేన్ , మహమ్మద్ జమీల్ అబ్దుల్ గఫర్, మమ్మద్ మజార్ మహ్మద్ రాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం



**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 19**
జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా బార్ అసోసియేషన్, సంగారెడ్డి కార్యాలయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దీ. సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో, జు.జ. కమిటీ ద్వారా న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దీ. సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ధారిపల్లి అశోక్, ఉపాధ్యక్షురాలు శ్రీమతి మంజులా రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీ/ా. సురేందర్, జు.జ. సభ్యులు జ. ఏరిల్ రెడ్డి, అంబదాసు, ఖ. అరుణ కుమారి, ఎరుబోతు సురేందర్, శ్రీనివాసు గౌడ్, నందు కుమార్, నర్సింలు, సందీప్ తదితరులతో పాటు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి -ఏఎస్పీ సుస్మిత





**నంద్యాల క్రైం, ఆగస్టు 19, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి యాప్ మహిళల భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలలో మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలు, మత్తుపదార్థాల నివారణ, శక్తి యాప్, ప్రభుత్వం మహిళల కొరకు రూపొందించిన చట్టాలు, అత్యవసర సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ సుస్మిత శక్తి యాప్ వినియోగం గురించి విద్యార్థినీ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. మహిళలు, బాలికలకు ఏవైనా సమస్యలు ఎదురైతే శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించవచ్చని, శక్తి యాప్ నంబర్ 7993485111ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. పోక్సో చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, బాలలపై ఎలాంటి వేధింపులు, హింస లేదా నేరాలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరాల గాళ్లు కొత్త కొత్త పద్ధతులలో అత్యాశ చూపించి సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందని కావున విద్యార్థిని విద్యార్థులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు నియంత్రించాలంటే స్వీయ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనప్పుడు ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు సమాచారం అందించాలని తెలిపారు. చిన్నారుల సమస్యలు, బాల్యవివాహాలపై సమాచారం ఉంటే 1098కు ఫోన్ చేయాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఏఎస్పీ సూచించారు. చెడుఅలవాట్లకు, మత్తుపదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా సరఫరా జరుగుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. . ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఎస్సై నాగేంద్ర ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది, కళాశాల టీచింగ్ స్టాఫ్‌తో పాటు నంద్యాల జిల్లా శక్తి టీం బృందం పాల్గొన్నారు.

# పచ్చని చెట్లని నరికేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించాలి.

**నంద్యాల ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్) :**

దీబగుంట్ల – బాబానగర్ రహదారిలో ఉన్న పచ్చని చెట్లను నరికేసిన వారిని కఠినంగా శిక్షించాలని సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేరంగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని తెలిసి కూడా పాఠశాల యాజమాన్యం రహదారి వెంబడి ఉన్న చెట్ల వలన తమ పాఠశాల ప్రాంగణం కనబడడం లేదని అమానుషంగా 462 చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. ఇంతకుముందు కూడా ఇలాగే శ్రీనివాస్ సెంటర్లో ప్రతాప్ థియేటర్ పక్కన ఉన్న పాలకొమ్మ చెట్టు అనే వృక్షాన్ని ఆక్రమణదారులు తొలగించేశారు. వీళ్లు ఇంత బరితెగించడానికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని ఇంతటి దారుణాలకు ఒడి కడుతున్నారు. కావున ప్రజలు ఇకనైనా మేల్కొని ఇలాంటి వాళ్ళని ప్రశ్నించడమే కాకుండా గట్టిగా బుద్ధి చెప్పాలి. అలాగే నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా




కొందరు స్వార్థపరులు చెట్లను నరికిస్తున్నారు. కావున దోషులను కఠినంగా శిక్షించేంతవరకు తమ నిరసన కార్యక్రమం రోజు కొనసాగుతుందని తెలియజేశారు

**పచ్చని చెట్లని నరికేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించాలి.**

దీబగుంట్ల – బాబానగర్ రహదారిలో ఉన్న పచ్చని చెట్లను నరికేసిన వారిని కఠినంగా శిక్షించాలని సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్

దేరంగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని తెలిసి కూడా పాఠశాల యాజమాన్యం రహదారి వెంబడి ఉన్న చెట్ల వలన తమ పాఠశాల ప్రాంగణం కనబడడం లేదని అమానుషంగా 462 చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. ఇంతకుముందు కూడా ఇలాగే శ్రీనివాస్ సెంటర్లో ప్రతాప్ థియేటర్ పక్కన ఉన్న పాలకొమ్మ చెట్టు అనే వృక్షాన్ని ఆక్రమణదారులు తొలగించేశారు. వీళ్లు ఇంత బరితెగించడానికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని ఇంతటి దారుణాలకు ఒడి కడుతున్నారు. కావున ప్రజలు ఇకనైనా మేల్కొని ఇలాంటి వాళ్ళని ప్రశ్నించడమే కాకుండా గట్టిగా బుద్ధి చెప్పాలి. అలాగే నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా కొందరు స్వార్థపరులు చెట్లను నరికిస్తున్నారు. కావున దోషులను కఠినంగా శిక్షించేంతవరకు తమ నిరసన కార్యక్రమం రోజు కొనసాగుతుందని తెలియజేశారు.

# రూ.22,323 కోట్ల వార్షిక ఋణ ప్రణాళిక విడుదల

**వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలకు అధిక ప్రాధాన్యత**

**6.74 లక్షల మందికి రుణ ప్రయోజనాలు అందేలా ప్రణాళిక**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 19)**

కర్నూలు జిల్లా 202627 వార్షిక ఋణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో విడుదల చేశారు. లీడ్ బ్యాంకు మేనేజర్ పి. మోహన్, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రణాళికను ఆవిష్కరించారు.

జిల్లాలో వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), విద్య, గృహ నిర్మాణం, ఎగుమతులు తదితర రంగాల అభివృద్ధికి అవసరమైన రుణ సదుపాయాలను విస్తృతంగా అందించడమే వార్షిక ఋణ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**రూ.22,323.13 కోట్ల రుణ లక్ష్యం**

202627 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మొత్తం రూ. 22,323.13 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించారు. సుమారు 6,74,445 మంది లబ్ధిదారులకు రుణ



ప్రయోజనాలు అందేలా ప్రణాళిక రూపొందించారు.

వ్యవసాయ రంగానికి రూ. 10,630.07 కోట్లు

ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 4,585.26 కోట్లు

విద్యా రుణాలకు రూ. 81.37 కోట్లు

హౌసింగ్ రంగానికి రూ. 310.91 కోట్లు

పేదల జీవనోపాధి/ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ. 14.88 కోట్లు

రెన్యువబుల్ ఎనర్జీకి రూ. 40.05 కోట్లు

ఇతర రంగాలకు రూ. 935.69 కోట్లు

ప్రాధాన్యతా రంగాల (పిఎస్ఎ) కింద రూ. 16,598.24 కోట్లు, ప్రాధాన్యతేతర రంగాల ( ఎన్పీఎస్-పిఎస్ఏ) కింద రూ. 5,724.89 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్ణయించారు.

**గతేడాది 138.79 శాతం రుణ ప్రగతి**

202526 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు జిల్లా బ్యాంకులు మొత్తం రూ. 24,153.34 కోట్ల రుణాలను పంపిణీ చేసి, నిర్దేశిత లక్ష్యంలో 138.79 శాతం ప్రగతి సాధించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ పి. మోహన్ వివరించారు.

202627లో వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులు, చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను బ్యాంకు రుణాలతో అనుసంధానం చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆర్థిక సహాయం అందేలా సమన్వయంతో పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.

# గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ముందస్తు ప్రణాళిక అవసరం

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్):**

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో, సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మందస్తు చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, డి పి ఓ, జెడ్పి సీఈవో మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పుడు వరకు చేపట్టవలసిన ఎన్నికల మందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యంత బాధ్యతాయుతమైన, సమయపరిమితితో కూడుకున్న ప్రక్రియ అని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రారంభ దశ నుండి ముగింపు దశ వరకు సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశంపై ముందుగానే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు మౌలిక వసతుల అవసరాలు పోలింగ్ కేంద్ర పరిస్థితులు తదితర అంశాలను ముందుగానే గుర్తించి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అధికారులు కచ్చితంగా పాటించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ కు వివరిస్తూ జిల్లాలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను, జిల్లాలో ఎన్నికల సన్నాహక చర్యలు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితాల తయారీ, ఎన్నికల సామగ్రి సమీకరణ, శాంతిభద్రతల ఏర్పాట్లపై జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ప్రస్తుతం పోలింగ్ కేంద్రాల తనిఖీ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఇప్పటికే స్పష్టత వచ్చిందని, నిర్ణయించిన కాలపట్టిక ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సంబంధించిన రిజర్వేషన్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను ఆగస్టు 22వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.జిల్లాలో మొత్తం 12 జెడ్పీటీసీ స్థానాలు







ఉన్నాయని, జెడ్పీటీసీ స్థానాల జాబితా, గుర్తింపు, కేటాయింపు ప్రక్రియ దాదాపు పూర్తయిందని తెలిపారు..పంచాయతీరాజ్ ఎన్నికల సన్నాహాలుపంచాయతీరాజ్ శాఖ పరిధిలో తొలిసారిగా 20 వార్డులకు సమగ్ర ఓటర్ల జాబితా ( ఇంటిగ్రేటెడ్ రోల్) ను ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 7 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపినట్లు వివరించారు. ఓటర్ల జాబితాల తయారీ, పరిశీలన, ప్రచురణ ప్రక్రియలను నిర్ణీత కాలపట్టికకు అనుగుణంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల (యు ఎల్ బి ఎస్) ఎన్నికలకు సంబంధించి సమగ్ర ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 3వ తేదీన సమగ్ర ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం ప్రతిపాదనలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్యను ముందుగానే అంచనా వేసి అదనపు బ్యాలెట్ బాక్సుల అవసరాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అవసరమైన అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామగ్రి సకాలంలో అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి జిల్లాలోని కొన్ని ప్రాంతాల సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జెడ్పీ సిఈఓ, మున్సిపల్ అధికారులు, డిపిఓతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులు సరిగ్గా ఉన్నాయా లేదా ? ఎస్సీ, ఎస్టీ, బీసీ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అంతేకాకుండా సున్నితమైన ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**. వాసు, మురళి లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు**

**. చరిత్రను భవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసే కళ ఫోటోగ్రఫీ: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల ఆగస్టు 19( రిపబ్లిక్ న్యూస్) :** బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నంది కేబుల్ లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వాసు, ఈనాడు దినపత్రిక నంద్యాల ఫోటోగ్రాఫర్ మురళి లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ అంతర్జాతీయ సంస్థ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జరుగుతున్న చరిత్రను భవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసి కళ్ళ ముందు నిలిపే గొప్ప కళ ఫోటోగ్రఫీ అన్నారు. వాసు నంది కేబుల్ లో న్యూస్ ఎడిటర్ గా, ఫోటోగ్రాఫర్ గా, మురళి సుదీర్ఘకాలంగా ఫోటోగ్రాఫర్ గా, ప్రస్తుతం ఈనాడు దినపత్రిక నంద్యాల ఫోటోగ్రాఫర్ గా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. నంద్యాలలో ఉన్న ఫోటోగ్రాఫర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్,జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ సభ్యులు ఎం.పి.వి.రమణయ్య,తోట శ్రీనివాసులు,శివరాం రెడ్డి,రామయ్య,ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను భవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసే కళ ఫోటోగ్రఫీ ...

**నంద్యాల క్యాప్చర్ స్టూడియో అధినేత చీకటి సుధీర్....**

**నంద్యాల ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్) :**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా క్యాప్చర్ స్టూడియో అధినేత చీకటి సుధీర్ మాట్లాడుతూ ప్రపంచ జరుగుతున్న చరిత్రనుభవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసి కళ్ళ ముందు నిలిపే గొప్ప కళ ఫోటోగ్రఫీ అని సమాజంలో జరుగుతున్న సంఘటనలను కళ్లకు కట్టినట్లు ప్రజలకు చేరవేయడంలో మా క్యాప్చర్ స్టూడియో ప్రజల ముందుంటుందని క్యాప్చర్ స్టూడియో అధినేత చీకటి సుధీర్ పేర్కొన్నారు మేము మా క్యాప్చర్ స్టూడియోను మా సంస్థ ద్వారా కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా, యువతకు ,నిరుద్యోగులకు ఫోటోగ్రాఫర్ గా తీర్చిదిద్దడంలో మా క్యాప్చర్ స్టూడియో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు,ఒక ఫోటో వెయ్యి మాటలతో సమానమనే విధంగా ప్రజా సమస్యలు, సామాజిక అంశాలను మా క్యాప్చర్ స్టూడియో కెమెరాల ద్వారా ప్రపంచానికి తెలియజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు,అలాగే నేను కర్నూలు జిల్లా,నంద్యాల జిల్లా లో సుదీర్ఘకాలంగా ఫోటోగ్రాఫర్ గా, ప్రస్తుతం "నేటి ప్రగతి"జాతీయ దినపత్రిక లో పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.......

# ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకం

**జిల్లా పర్యటక శాఖ అధికారి సునీల్ కన్నా**






**నంద్యాల బ్యూరో,ఆగస్టు 19 (రిపబ్లిక్ న్యూస్):** ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని జిల్లా పర్యాటకశాఖ అధికారి డాక్టర్ ఏ సునీల్ కన్నా కొనియాడారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో టాక్సీ, బస్సు, ఆటో డ్రైవర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వచ్చే యాత్రికులు, ప్రయాణికుల తో ఎలా ప్రవర్తించాలి వారి అవసరాలు ఎలా తీర్చాలి అనే అంశాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. జస్వంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రాంతాల్లో సేవలందిస్తున్నటువంటి సర్వీస్ ప్రొవైడర్లకు ఈ శిక్షణ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు అందులో భాగంగా నంద్యాల పట్టణంలోని బస్సు ఆటో టాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్థానికంగా ఉన్న డ్రైవర్లకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, హోటల్ మేనేజ్మెంట్ కళాశాలకు చెందినటువంటి అధ్యాపకులు డాక్టర్ వి తిమ్మప్ప, భార్గవి, శివరామకృష్ణ డ్రైవర్లకు పర్యాటకలతో ఎలా ప్రవర్తించాలి, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశాలపై శిక్షణనిచ్చారు. అనంతరం డ్రైవర్లకు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు సర్టిఫికెట్లు అందించారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి అసెంబ్లీ లో చర్చించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ఆగస్టు 19రిపబ్లిక్ న్యూస్**

శాసనసభ లో ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చర్చించారు. ఆళ్లగడ్డ లో 80సంవత్సరాల క్రితం ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి రెడ్డి 10ఎకరాల భూమి స్కూల్ కోసం ఇచ్చారని అందులోనే స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఉన్నాయని డిగ్రీ కాలేజీ కి రూములు లేవని ల్యాబ్ లలో, ఆఫీస్ రూములో క్లాస్సెస్ జరుపుకుంటున్నారని సరి పడ లెక్చరర్ లు లేరని ఎప్పుడో కట్టిన పాత బిల్డింగ్ లోనే స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ నడుపుతున్నారని రూములు లేక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గొడవ పడుతున్నారని. ఈ గ్రౌండ్ చుట్టూ ప్రహరీ గోడ ఉండేదాని మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ లో మీటింగ్ పెట్టినపుడు ఆ ప్రహరీ గోడ కూల్చేషారాణి గౌరవ విద్యా శాఖ మంత్రి లోకేష్ ఈ విషయం పై ద్రుష్టి ఉంచి డిగ్రీ కాలేజీ కి రూములు, కంప్యూటర్ లు, ల్యాబులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఏర్పాటు చేయాలనీ కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com